




# మనం

## మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

మంగళవారం | 22 | ఆగస్టు | 2023 | పేజీలు : 8







# సీఎం సారూ...
# ఏడుపాయలకు రండి.... ప్లీజ్

- తొమ్మిదేళ్లలో ఒక్కసారి రాలే
- ఈసారైనా వస్తారా? నిధులిస్తారా?
- ఏడుపాయలకు సీఎం రాకపై ఎదురుచూపులు
- సారొస్తే నిధులిస్తారని గంపెడాశ
- వనంలో వరాల వర్షం కురిసేనా?
- రేపే మెదక్ కలెక్టరేట్ ప్రారంభానికి కేసీఆర్
- వన దుర్గమ్మను దర్శించుకొని ప్రారంభించాలని విజ్ఞప్తి

పాపన్నపేట, ఆగస్టు 21, మనం న్యూస్: ఏడుపాయల వనదుర్గామాత దేవస్థానం మెదక్ జిల్లా పాపన్నపేట మండలం నాగసానిపల్లి గ్రామంలో ఏడుపాయల నదీ ఒడ్డున వెలిసి, వందల ఏళ్ల చరిత్ర కలిగిన పుణ్యక్షేత్రం. తండ్రి పరీక్షిత్ మహరాజ్ కోసం జనమేజయుడు సర్పయాగం చేసిన ప్రాంతం. గంగదేవి ఏడు పాయలుగా చీలి ప్రవహించడం వల్ల ఏడుపాయలుగా పిలువబడుతుంది. హైదరాబాద్‌కు 80 కి.మీ.ల దూరంలో ఉన్న ఈ దేవస్థానానికి రాష్ట్ర నలుమూలల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి సైతం ఏటా దాదాపు 40 లక్షలకు పైగా భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారు. అంతటి ప్రాశస్త్యం కలిగిన దేవస్థానం స్వరాష్ట్రం ఏర్పడ్డ తర్వాత కూడా అభివృద్ధి అంతంత మాత్రంగానే ఉండడంతో మండల వాసులు సీఎం కేసీఆర్ నిధులు కేటాయిస్తారని గంపెడాశతో ఉన్నారు. సీఎం కేసీఆర్ ఎక్కడ అడుగు పెడితే అక్కడ వరాలు కురిపిస్తారని అందరూ అనుకుంటుంటారు. అదే మిగతా 2లో..

# ఏడోస్సారి



-అసెంబ్లీ బరిలో హరీష్‌రావు

-ఇప్పటికే డబుల్ హ్యాట్రిక్ విజయాలు

-మరోమారు ప్రజల ముందుకు

-రికార్డు మెజార్టీపైనే దృష్టి

2 లో



# మళ్లీ పాతోళ్లే

- సిద్దిపేట నుంచి హరీష్‌కు ఏడోసారి
- దుబ్బాక నుంచి 'కొత్త'కు అవకాశం
- పెండింగ్‌లో నర్సాపూర్

సిద్దిపేట, ఆగస్టు 21, మనం న్యూస్ ప్రతినిధి: రాబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన తొలి జాబితాలో మెజార్టీ స్థానాలు మళ్లీ పాతోళ్లకే దక్కాయి. గెలిచినోళ్లకు మరో అవకాశం, మిగతా 3లో..



# సీఎం సారూ..
# ఏడుపాయలకు రండి ... ప్లీజ్



మొదటి పేజీ తరువాయి..

తరహాలో సీఎం కేసీఆర్ ఏడుపాయలకు రావాలని, వనంలో వరాల వర్షం కురిపించాలని పాపన్నపేట, కొల్చారం మండల ప్రజలు బలంగా కోరుకుంటున్నారు. స్వరాష్ట్రం సిద్ధించి తొమ్మిదేళ్లు నిండి దశాబ్ధి ఉత్సవాలు సైతం చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ తొమ్మిదేళ్లలో సీఎం కేసీఆర్ ఒక్కసారి కూడా ఏడుపాయలకు రాలేకపోయారు. ఈసారి ఎలాగైనా ఏడుపాయల వనదుర్గామాతను దర్శించుకొని ఆశీస్సులు తీసుకుంటారని అందరూ అనుకుంటున్నారు. ఇదే జరిగితే ఏడుపాయలకు భారీగా నిధులు కుమ్మరించడం కూడా ఖాయమని ఈ ప్రాంత వాసులు ఆశతో ఉన్నారు. ఎందుకంటే ఆధ్యాత్మిక కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనే సీఎం కేసీఆర్ గతంలో పర్యటించిన ప్రదేశాలైనా యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం, సమ్మక్క సారలమ్మ, కొండగట్టు ఆలయాలకు భారీగా నిధులు కేటాయించిన సంగతి తెలిసిందే. కాబట్టి ఖచ్చితంగా ఈసారి ఏడుపాయల రావాలని, భారీగా నిధులు కేటాయించాలని ఇక్కడి ప్రాంతవాసులు బలంగా కోరుకుంటున్నారు.

### ఏడుపాయల్లో కానరాని అభివృద్ధి...

ఏడుపాయల దేవస్థానానికి వివిధ రూపాల్లో ఏటా కోట్లలో ఆదాయమున్నా అభివృద్ధికి నోచుకోకపోవడం విచారకరం. సౌకర్యాలు లేని దేవస్థానానికి ఏడుపాయల దుర్గామాత దేవస్థానం కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తోందనడంలో సందేహం లేదు. ఎందుకంటే ఇక్కడ విపరీతమైన వసతి గృహాల కొరత, కళ్యాణ కట్ట లేకపోవడం, దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు కనీసం తాగడానికి తాగునీరు అందించకపోవడం, మహిళలు స్నానాలు చేయడానికి, బట్టలు మార్చుకోవడానికి శాశ్వతమైన స్నానపు గదులు లేకపోవడం దురదృష్టకరం. ఇవే కాదు పార్కింగ్ స్థలం, పెండింగ్‌లో ఉన్న ఆర్టీసి ప్రయాణ ప్రాంగణం ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సమస్యలకు నిలయంగా మారింది దేవస్థానం పరిసర ప్రాంతం. కరోనా తర్వాత మొదటిసారి బాలాగౌడ్ ఛైర్మన్‌గా ఏర్పడిన పాలకవర్గం ఆశించిన స్థాయిలో సమస్యలను పరిష్కరించలేదు కదా కనీసం తాగునీరు కూడా అందించడంలో సఫలీకృతం కాలేదు. ఇది ఆ పాలకమండలి పనితనానికి నిదర్శనంగా చెప్పవచ్చు. అయితే అదే పాలకవర్గానికి మరోసారి పగ్గాలు అప్పజెప్పిన ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డిపైనా విమర్శలు ఆగడం లేదు. ఇచ్చిన వాళ్లకే మరోసారి అవకాశం ఇవ్వడం వలన కొత్తవాళ్లు అవకాశాలు కోల్పోతున్నారనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే ఈఓ సార శ్రీనివాస్‌కు, పాలకమండలి ఛైర్మన్ బాలాగౌడ్‌కు సఖ్యత లేకపోవడం కూడా అభివృద్ధికి ఆటంకం కలగడానికి కారణమని భక్తులు భావిస్తున్నారు.

### -స్థానిక లీడర్లపై తీవ్ర విమర్శ

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలైనా ఏడుపాయల అభివృద్ధి అంతంతమాత్రమే అని స్థానిక లీడర్లపై ప్రజల్లో తీవ్ర విమర్శలు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో జాతరలకు ఒక ప్రత్యేకమైన విశిష్టత ఉంది. రాష్ట్రంలో సమ్మక్క సారక్క జాతర తర్వాత అంతటి ప్రాముఖ్యత గల ఏడుపాయలలో ప్రతి ఏటా మహాశివరాత్రి నాడు అత్యంత వైభవంగా జరిగే జాతర ఉత్సవాలకు లక్షలాదిమంది భక్తులు తరలివస్తారు. ఇంత గొప్ప జాతరకు గత తొమ్మిదేళ్లలో ఒక్కసారి కూడా సీఎం కేసీఆర్‌ను ఏడుపాయలకు తీసుకురావడంలో స్థానిక ఎమ్మెల్యేలు పద్మా దేవేందర్‌రెడ్డి, మదన్‌రెడ్డిలు విఫలమయ్యారనే ఆరోపణలు ఉన్నాయి. అయితే ఏడుపాయల దేవస్థానం హైలైట్ అయితే దేవస్థానం నుండి వచ్చే కమీషన్‌లు స్థానిక లీడర్లకు కరువవుతాయని, అందుకే దేవస్థానాన్ని సీఎం దృష్టికి తీసుకువెళ్లడం లేదనే చర్చ నడుస్తుంది.


### -సీఎం కేసీఆర్‌పైనే గంపెడాశలు

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఎన్నో ఆలయాలు అభివృద్ధి చెందాయి. కానీ తొమ్మిదేళ్లయినా ఏడుపాయల దేవస్థానం అభివృద్ధి చెందకపోవడంతో మండల ప్రజలు తీవ్ర నైరాశ్యంలో ఉన్నారు. ఎవరికి చెప్పినా ఏముందిలే..! షరా మామూలే అని ప్రశ్నించడం మానేసారు. ప్రతి ఏటా మహాశివరాత్రి జాతరకు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించే జిల్లా మంత్రి హరీష్‌రావు ఏడుపాయల అభివృద్ధి విషయమై ఇదివరకే సీఎం కేసీఆర్‌తో చర్చించారా? లేదా కావాలనే ప్రస్తావన తేలేదా ... అనే వాదనలు కూడా వినవస్తున్నాయి. ఇప్పటికైనా ఈనెల 23వ తేదీన మెదక్ కలెక్టరేట్ భవన ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న సీఎం కేసీఆర్‌ను ఏడుపాయల దేవస్థానానికి తీసుకురావడంలో మంత్రి హరీష్ రావు చొరవ తీసుకోవాలని, సీఎం యాదాద్రి, కొండగట్టుకు కేటాయించిన తరహాలో ఏడుపాయల దేవస్థానానికి భారీగా నిధులు కేటాయించేలా సీఎం కేసీఆర్‌కు మనసు కలిగేలా వనదుర్గామాతను మనం ప్రార్ధిద్దాం.

# ఏడోస్సారి

సిద్దిపేట, ఆగస్టు 21, మనం న్యూస్ ప్రతినిధిః సిద్దిపేట పేరంటేనే అభివృద్ధికి కంచుకోట. సిద్దిపేట పేరంటేనే నేడు దేశవ్యాప్తంగా ఒక రోల్ మోడల్ నియోజకవర్గం. సిద్దిపేట అనే పేరును జాతీయ స్థాయిలో ఇనుమడింపజేస్తున్న నాయకుడు ప్రస్తుత రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు. మామ కేసీఆర్ ఆశయాలకు అనుగుణంగా ఆయన చూపిన మార్గంలో సిద్దిపేట నియోజకవర్గంలో అనూహ్యంగా అడుగు పెట్టి ఎప్పటికప్పుడు తనదైన మార్కు రాజకీయంతో సిద్దిపేట ప్రజల అభిమానం చూరగొన్న అభిమాన నాయకుడతడు. ఎవ్వరికీ సాధ్యం కాని, భవిష్యత్తులో మరెవ్వరూ చేదించలేని రికార్డు మెజార్టీలను సాధిస్తూ ఇప్పటికే డబుల్ హ్యాట్రిక్ విజయాలతో మరోమారు ఏడోస్సారి ప్రజా ఆశీర్వాదం కోసం హరీష్ రావు సిద్దిపేట అసెంబ్లీ బరిలో నిలువనున్నారు. హరీష్‌రావు... అభివృద్ధికి చిరునామా... హరీష్‌రావు నేటి యువ తరానికి రోల్ మోడల్... హరీష్‌రావు ప్రత్యర్ధి పోటీ చేయాలంటేనే హడల్.... ఒక వైపు అభివృద్ధిలో, మరో వైపు ఆదర్శ నియోజకవర్గ నిర్మాణంలో సిద్దిపేటను పతాక స్థాయిలో నిలబెట్టిన లీడర్ అతడు. ఒకేమారు ఒకే సమయంలో నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల యోగక్షేమాలు తెలుసుకునే సవ్యసాచి అతడు. పోటీ చేసిన ప్రతీసారి ఎలేని ప్రజాభిమానంతో ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న అపర భగీరథుడతడు. తెలంగాణ ఉద్యమంలో అందరిలోనూ ఉద్యమ స్ఫూర్తిని నింపడంలో ముందుండి నడిపించిన హరీష్‌రావు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం కేసీఆర్ నేతృత్వంలో ఏర్పడిన తొలి ప్రభుత్వంలో భారీ నీటి





పారుదల శాఖ మంత్రిగా అసాధ్యమనుకున్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణాన్ని అతి తక్కువ కాలంలో నిర్మాణం చేసి సుసాధ్యం చేసిన అపర భగీరథుడతడు. మార్కెటింగ్ శాఖ మంత్రిగా, అన్నదాతలకు అవసరమైన మార్కెటింగ్ సౌకర్యం కోసం విరివిగా గోడౌన్‌లు నిర్మించి రైతు బాంధవుడయ్యాడు. రెండవసారి ప్రభుత్వంలో కీలకమైన ఆర్థిక శాఖను చేపట్టి ఎప్పటికప్పుడు ప్రభుత్వ ఖజానాను తనదైన శైలిలో గలగలలాడిస్తూ సరికొత్త సంక్షేమ పథకాలకు నాంది పలికిన యోగి అతడు. వైద్యారోగ్య శాఖ మంత్రిగా నేను రాను బిడ్డో సర్కారు దవాఖానాకు... అనే స్థాయి నుంచి సర్కారు వైద్యమే సరైన వైద్యము... అనే రీతిలో ఆసుపత్రుల నిర్మాణం, వైద్య సేవల తీరులో విప్లవాత్మక మార్పులు తెచ్చిన అసలుసిసలు వైద్యుడతడు. ఏది ఏమైనా ప్రజల మనస్సుల్లో గూడు కట్టుకున్న హరీష్‌రావుకు మరోసారి సిద్దిపేట నుండి అవకాశం లభించడంతో గత అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన 1 లక్ష 18 వేల 699 రికార్డు ఓట్ల మెజార్టీని తిరగ రాయడమే లక్ష్యంగా బరిలోకి దిగనున్న హరీష్‌రావుకు 'ఆల్ ది బెస్ట్'.

### సంబరాలు

హరీష్‌రావు సిద్దిపేట అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్ధి ... అంటూ ప్రకటన వెలువడడమే తరువాయి. నియోజకవర్గ వ్యాప్తంగా ఎక్కడికక్కడ బిఆర్ఎస్ శ్రేణులు సంబరాలు నిర్వహించాయి. క్యాంప్ కార్యాలయంలో పటాసులు పేలుస్తూ మిఠాయిలు తినిపించుకుంటూ బిఆర్ఎస్ శ్రేణులు ఆనందంలో మునిగిపోయాయి.

## కొమురవెల్లిలో నాగుల పంచమి వేడుకలు



కొమురవెల్లి, ఆగస్టు 21, మనం న్యూస్ః కొమురవెల్లి మండల కేంద్రంలో శ్రావణమాసం పురస్కరించుకొని సోమవారం రోజున నాగుల పంచమి సందర్భంగా ఎల్లమ్మతల్లి దేవాలయం సమీపంలోని పుట్ట వద్ద నాగుల పంచమి సందర్భంగా గ్రామ మహిళలు పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగమ్మ ఆశీస్సులతో ప్రజలంతా చల్లగా ఉండాలని వారు ఆకాంక్షించారు. ఉదయం నుండే మహిళలు పెద్ద ఎత్తున తరలి రావడంతో ఆలయ ప్రాంగణం మహిళలతో కిక్కిరిసిపోయింది.

## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

సిద్దిపేట రూరల్, ఆగస్టు 21, మనం న్యూస్ః ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ప్రజావాణి ఒక చక్కటి వేదిక అని జిల్లా రెవెన్యూ అధికారి నాగరాజమ్మ అన్నారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలనుండి వచ్చిన ఆర్జీలను స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలపై 44 దరఖాస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాలలను పరామర్శించిన సిడిపిఓ చంద్రకళ



దౌల్తాబాద్, ఆగస్టు 21, మనం న్యూస్ః దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ గ్రామానికి చెందిన దొడ్డి యాదగిరి ఇటీవల మృతి చెందడంతో వారి ముగ్గురు కుమార్తెలు అనాథలుగా మిగిలారు. విషయం తెలుసుకున్న జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారులు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దుబ్బాక సిడిపిఓ చంద్రకళ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ గిరిజ, బాలల సంరక్షణ విభాగం కౌన్సిలర్ నర్సింలులు గ్రామంలో దొడ్డి యాదగిరి కుమార్తెలు శిరీష, రిషిక, శ్రీవాణిలను పరామర్శించారు. అతి చిన్న వయసులోనే తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మిగలడం చాలా బాధాకరమన్నారు. బాలల సంరక్షణకై జిల్లా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# మళ్లీ పాతోళ్లే












ఎవరూ టెన్షన్ పడొద్దు... సిట్టింగ్‌లకే సీట్లు... కొన్ని చోట్ల మీ పని బాగా లేదు.. మెరుగుపరుచుకుంటే బయట పడు తారు..... అంటూ చురకలంటించి వారిని ప్రజాక్షేత్రంలో విరివిగా తిరిగేవిధంగా సిద్ధం చేశారు. కేసీఆర్ వ్యూహం ఫలించి తెలంగాణ దశాబ్ధి ఉత్సవాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రకటనలతో ప్రభుత్వ యంత్రాంగంతో కలిసి ఎమ్మెల్యేలు, గతంలో టికెట్ పొంది ఓడిపోయిన వారు మరోసారి తమ చొరవను చూడంతో సర్వేలన్నీ వారివైపే మొగ్గు చూపగా కేసీఆర్ జంబో లిస్ట్‌ను ప్రకటించారు. ఇందులో భాగంగా ఉమ్మడి మెదక్ జిల్లా నుండి నర్సాపూర్ మినహా మిగిలిన అసెంబ్లీ స్థానాలన్నింటికీ ఏకకాలంలో పేర్లను అనౌన్స్ చేసి సస్పెన్స్‌కు తెర దించారని చెప్పవచ్చు. ముఖ్యంగా దుబ్బాక, పటాన్‌చెరు, జహీరాబాద్, ఆందోల్ వంటి అసెంబ్లీ స్థానాల్లో ఈసారి మార్పు తప్పదంటూ ఊహా గానాలు వినిపించినప్పటికీ సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం జరిగి నప్పటికీ కేసీఆర్ మాత్రం తన పాత కాపులపైనే అపార నమ్మకం ఉంచా రు. గజ్వేల్ నియోజకవర్గం నుండి ముచ్చటగా మూడోసారి కేసీఆర్ బరిలోకి దిగుతుండగా, సిద్ధిపేట నియోజకవర్గం నుండి ఏడవ సారి అసెంబ్లీ ఎన్నికల బరిలో రికార్డుల రారాజు మంత్రి హరీష్‌రావు బరిలో ఉండబోతున్నారు. అచ్చొచ్చిన సెంటిమెంట్ నియోజకవర్గమైన హుస్నాబాద్ నియోజకవర్గం నుండి వొడితల సతీష్‌కుమార్ మూడవసారి బరిలోకి దిగనుండగా దుబ్బాక నియోజకవర్గం నుండి ఎంపిగా ప్రాతినిధ్యం వహిస్తున్న కొత్త ప్రభాకర్‌రెడ్డికి అవకాశం కల్పిం చారు. మెదక్ జిల్లాలోని మెదక్ నియోజకవర్గం నుండి యథావిధిగా పద్మా దేవేందర్ రెడ్డి బరిలో నిలవనుండగా, నర్సాపూర్ నియోజకవర్గ విషయంలో కాసింత వెయిటింగ్‌ను ప్రదర్శించారు. ఈ స్థానం నుండి ఎవరు పోటీ చేస్తారనే విషయంలో మరో మూడు నాలుగు రోజుల్లో క్లారిటీ రానున్నట్లు సమాచారం. అదేవిధంగా సంగారెడ్డి జిల్లా సంగా రెడ్డి నియజకవర్గం నుండి చింత ప్రభాకర్, నారాయణఖేడ్ నుండి భూ పాల్‌రెడ్డి, ఆందోల్ నుండి చంటి క్రాంతి కిరణ్, పటాన్‌చెరు నుండి గూడెం మహిపాల్‌రెడ్డి, జహీరాబాద్ నుండి మాణిక్యరావులు బిఆర్ఎస్ అభ్యర్థులుగా బరిలో ఉండబోతున్నారు. ఏది ఏమైనా కేసీఆర్ ప్రకటించిన జంబో అభ్యర్థుల లిస్ట్‌తో విపక్షాలు డైలమాలో పడ్డాయనే చెప్పవచ్చు.

మొదటి పేజీ తరువాయి..
ఓడినోళ్లకు ఇంకో ఛాన్స్ ఇస్తూ కేసీఆర్ తన అభ్యర్థులపై అపార నమ్మకం ఉంచి తొలి జాబితాను ప్రకటించారు. శ్రావణ మాసంలో మంచి ఘడియలను దృష్టిలో ఉంచుకొని మధ్యాహ్న 2:35 గంటలకు కేసీఆర్ తన జంబో అభ్యర్థుల లిస్ట్‌ను ఏకకాలంలో ప్రకటించి అందరినీ ఆశ్చర్యానికి గురి చేశారు. రాబోయే ఎన్నికల్లో అధికారమే లక్ష్యమంటూ ఒక వైపు బీజేపి, మరో వైపు కాంగ్రెస్‌లు పోటా పోటీగా మాటలు మాట్లాడుతుంటే కేసీఆర్ మా త్రం ఎలాంటి అంచనాలకు తావివ్వకుండా తన ఒరిజినల్ మార్క్‌ను చాటుతూ సర్వేల ప్రకారం లిస్ట్‌ను అనౌన్స్ చేసి గత కొంత కాలంగా సాగుతున్న సస్పెన్స్‌కు తెర దించారు. మూ న్నాలుగు నెలల క్రితం జరిగిన సమావేశంలో

# రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేసిందేమీ లేదు

### ప్రభుత్వం చేసిన మాఫీ వడ్డీలకే సరిపోయింది

### టిపిసిసి ఉపాధ్యక్షులు పన్యాల శ్రవణ్‌కుమార్‌రెడ్డి

దుబ్బాక టౌన్, ఆగస్టు 21, మనం న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకుంటున్నామని గొప్పలు చెప్తుంది తప్ప రైతులకు చేసిందేమీ లేదని, అకాల వర్షాలతో రైతులు పంట నష్టపోతే ఇంత వరకు పంట నష్టపరిహారం చె ల్లించకపోవడం బాధాకరమని టిపిసిసి ఉపాధ్యక్షులు పన్యాల శ్రవణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం రోజున దుబ్బాక మండలం బల్వంతాపూర్ వడ్డేర కాలనీ, దుంపలపల్లికి చెందిన పలువురు శ్రవణ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతు పక్షపాతి అని గొప్పలు చెప్పుకోవడం తప్ప రైతులకు చేసిందేమీ లేదని, లక్ష రుణమాఫీ చేస్తామని రైతులను మభ్య పెట్టింది తప్ప రుణమాఫీ చేసింది ఏమీ లేదన్నారు. రుణమాఫీ చేసామని గొప్పలు చెప్తున్న ప్రభుత్వం వడ్డీలకే ఆ రుణమాఫీ పరిమితం అయిందన్నారు. అకాల వర్షంతో పంట నష్టపోతే రూ.10 వేల పరిహారం చెల్లిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి ఇంత వరకు రైతులకు ఆ పరిహారం అందించలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వస్తే రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తుందన్నారు. గ్యాస్ సిలిండర్ కూడా రూ. 500లకే అందించడం జరుగుతుందన్నారు. వడ్డేర కులానికి ఈ ప్రభుత్వం ఎలాంటి ఉపాధి కల్పించలేదని, ఇప్పటికైనా ఈ ప్రభుత్వం ఆ కులానికిఉపాధి కల్పించి ఆదుకోవాలన్నారు. దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే అది కాంగ్రెస్‌తోనే సాధ్యమని, రాష్ట్రంలో, నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నక్క బాలవెంకన్న, గున్నాల సాయికృష్ణ గౌడ్, కమలాకర్, దండబోయిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.






# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

కొండపాక, ఆగస్టు 21, మనం న్యూస్ః ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఆయుర్వేదంతోనే పరిపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని ఆయుష్ మెడికల్ ఆఫీసర్ డా రజిని అన్నారు. ఆయుష్ డాక్టర్ రజిని ఆధ్వర్యంలో సోమవారం కొండపాకలోని సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లో మాన్‌సూన్ హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. 450 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పోషకాహారాన్ని తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ శివ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పోచమ్మ బోనాల ఊరేగింపు



జగదేవ్‌పూర్, ఆగస్టు 21, మనం న్యూస్ః జగదేవ్‌పూర్ మండల కేంద్రంలో కుమ్మర సంఘం ఆధ్వర్యంలో పోచమ్మకు ఘనంగా బోనాలు సమర్పించారు. బోనాలు రోడ్డుపై సమూహంగా బయల్దేర డంతో స్థానిక ప్రజలు చూడడానికి తండోపతండాలుగా బయటకు వ చ్చారు. ఒగ్గు వారి కళాకారుల నృత్యాలు, శివసత్తుల ఆటపాటలు ఆకర్షించాయి. శ్రావణమాసం కావడంతో అమ్మవారికి ఘనంగా బోనాలు సమర్పించినట్లు సంఘం నాయకులు తెలిపారు. ప్రతి ఒక్క రు ఆధ్యాత్మికతను పెంచుకొని ఉండాలన్నారు. జగదేవ్‌పూర్ గ్రామా న్ని సుఖసంతోషాలతో ఆనందంగా సిరులతో నింపాలని కోరారు. ఈ కార్యక్రమంఓ కుమ్మర సంఘం నాయకులు దాచారం కనకయ్య, బాల నర్సయ్య, జహంగీర్, వెంకటేష్, కనకరాజు మహిళలు పాల్గొన్నారు.

## గాంధీభవన్‌లో దరఖాస్తు దాఖలు చేసిన కత్తి కార్తీక గౌడ్



దుబ్బాక, ఆగస్టు 21, మనం న్యూస్ః దుబ్బాక నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలవడానికి టికెట్ కేటాయించాలని కోరుతూ తెలంగాణ కాంగ్రెస్ అధికార ప్రతినిధి కత్తి కార్తీక గౌడ్ సోమవారం గాంధీ భవన్‌లో దరఖాస్తు దాఖలు చేశారు. దుబ్బాక నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా గా కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆమె హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో దరఖాస్తు దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిసి అభ్యర్థిగా తనకు అవకాశం ఇచ్చినట్లయితే దుబ్బాక గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తామన్నారు. తిరిగి కాంగ్రెస్‌కు కంచుకోటగా దుబ్బాకను మార్చుతామన్నారు.



# లిక్కర్ 'లక్కీ' డ్రా

### కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య డ్రా పద్ధతి

### జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

సిద్దిపేట, ఆగస్టు 21, మనం న్యూస్ ప్రతినిధిః నియమ నిబంధనలు అనుసరిస్తూ ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా అత్యంత పారదర్శకంగా మద్యం షాపుల లైసెన్స్‌ల జారీ ప్రక్రియను నిర్వహించామని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్ అన్నారు. సోమవారం రెండు సంవత్సరాల కాల పరిమితితో కూడిన మద్యం షాపుల లైసెన్స్ జారీ లాటరీ పద్ధతిని విపంచి కళా నిలయంలో నిర్వహించారు. పోలీసు, ఎక్సైజ్ శాఖ కట్టుదిట్టమైన ఏర్పాట్లను ప్రక్రియను పూర్తి చేశారు. జిల్లాలోని 93 షాపులకు 4166 దరఖాస్తులు రాగా వాటి నుండి లక్కీ డ్రా తీస్తూ మద్యం దుకాణాల కేటాయింపును ఖరారు చేశారు. ఫోటో, వీడియో చిత్రీకరణ చేస్తూ అత్యంత పారదర్శకంగా ఈ డ్రా పద్ధతిని కొనసాగించారు. దరఖాస్తుదారులు పెద్ద సంఖ్యలో ఉండడంతో కేవలం టోకెన్ కలిగి ఉన్న వారిని మాత్రమే లోనికి అనుమతించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ శ్రీనివాసమూర్తి, ఎక్సైజ్ సిఐలు, ఎస్ఐలు తదితరులు



పాల్గొన్నారు.





# మైనంపల్లి మాటలు జాగ్రత్త

సిద్దిపేట రూరల్, ఆగస్టు 21, మనం న్యూస్ః అనునిత్యం ప్రజల మేలును కాంక్షించే ప్రజా నాయకుడు మంత్రి హరీష్‌రావును విమర్శిస్తే సహించేది లేదని బిఆర్ఎస్ శ్రేణుల నిరసనలు వెల్లువెత్తాయి. మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మంత్రి హరీష్‌రావుపై విమర్శలు చేయడం తగదని, ఇలాంటి విమర్శలు చేస్తే సహించేది లేదని నిరసిస్తూ గణేష్‌నగర్‌లో, ముస్తాబాద్ చౌరస్తాలో మైనంపల్లి ఫ్లెక్సీని దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మెదక్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మైనంపల్లి ఏం అభివృద్ధి చేశాడని నేడు హరీష్‌రావును ప్రశ్నిస్తున్నారన్నారు. అభివృద్ధి అంటే సిద్దిపేటకు రావాలని, నేడు సిద్దిపేట దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. కాంగ్రెస్ బీజేపితోపై కుమ్మక్కై హరీష్‌రావుపై విమర్శలు చేస్తే ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారు. హరీష్‌రావుపై పోటీ చేయడమంటే పిచ్చుక మీద బ్రహ్మాస్త్రమన్నారు. ఎందరో గొప్ప నాయకులు డిపాజిట్‌లు కూడా కోల్పోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్లు సద్ది నాగరాజు, కెమ్మసారం ప్రవీణ్, సాయన్నగారి సుందర్, ఆలకుంట కవిత అశోక్, నాయకులు ఆలకుంట మహేందర్, సత్తిరెడ్డి, బొంగు రాజేందర్‌రెడ్డి, కిట్టు, లిఖిత్, మహిళా నాయకురాళ్లు కనకలక్ష్మి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

**–తొగుటలో...** తెలంగాణ ఉద్యమ నాయకులు, మంత్రి హరీష్‌రావుపై మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి ఒక ప్రకటనలో ఖండించారు. హరీష్‌రావుపై విమర్శలు చేయడం అంటే సూర్యునిపై ఉమ్మేసినట్లే అవుతుందన్నారు. బిఆర్ఎస్‌లో ఉంటూ సీఎం కసీఆర్ ఆశీర్వాదంతో రెండుమార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై నేడు మంత్రి మీద విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. మైనంపల్లిపై పార్టీ పరంగా క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

**–గజ్వేల్‌లో...** తెలంగాణ ఉద్యమ కాలం నుండి ఒక క్రమశిక్షణ గల కార్యకర్తగా కేసీఆర్ ఆదేశానుసారం పని చేసే నాయకుడు హరీష్‌రావుపై మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు వ్యాఖ్యలు శోచనీయమని గజ్వేల్ ఏఎంసి ఛైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన ప్రతి టాస్క్‌ను





విజయవంతంగా నిర్వహిస్తూ నిజాయితీగా అమలు చేసే నిఖార్సైన నాయకుడు మంత్రి హరీష్‌రావు అన్నారు. మెదక్ నియోజకవర్గంలో ఉద్యమ కాలం నుండి పని చేస్తున్న పద్మా దేవేందర్‌రెడ్డి సీఎం కేసీఆర్ అవకాశం కల్పిస్తే జీర్ణించుకోలేని మైనంపల్లి హరీష్‌రావుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నాడన్నారు. కొడుకు రాజకీయ ప్రవేశం కోసం ఇలా అవాకులు చవాకులు పేలితే మైనంపల్లి రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతుందన్నారు. కేవలం తమ స్వార్థం కోసం రాజకీయా లను వాడుకుంటే బిఆర్ఎస్ పార్టీలో నడవదని పార్టీ అధినేత ఆదేశాల మేరకు క్రమశిక్షణతో పని చేస్తేనే అవకాశాలు లభిస్తాయన్నారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి ఆశీస్సులతో దేశంలోనే రికార్డు స్థాయి మెజార్టీతో గెలుపొందిన హరీష్‌రావుపై వ్యాఖ్యలు చేయడం తగదని, ఇప్పటికైనా తన వ్యాఖ్యలు ఉపసంహరించుకొని బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.



# బీజేపి గెలుపు కోసం సైనికుల్లా కృషి చేయాలి

**-కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలి**

**-బిఆర్ఎస్ కుటుంబ పాలనను అంతమొందించాలి**

**-మహారాష్ట్ర (షోలాపూర్) సౌత్ బీజేపి ఎమ్మెల్యే సుభాష్‌చంద్ర దేశ్‌ముఖ్**




మిరుదొడ్డి, ఆగస్టు 21, మనం న్యూస్ః రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపి పార్టీ అధికారంలోకి రావడం కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మహారాష్ట్ర (షోలాపూర్) సౌత్ బీజేపి ఎమ్మెల్యే సుభాష్‌చంద్ర దేశ్‌ముఖ్ అన్నారు. సోమవారం మిరుదొడ్డి మండల పార్టీ అధ్యక్షులు దేవరాజు ఆధ్వర్యంలో స్థానిక శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా ఆయన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కార్యకర్తలే కీలకమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీపై ప్రజలు సుముఖంగా లేరన్నారు. రానున్న ఎన్నికల్లో బీజేపి పార్టీ అధికారంలోకి రావడం కోసం కార్యకర్తలకు దిశా నిర్ధేశం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలను ప్రభుత్వం చేస్తున్న మోసాలను ఎండ గడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించాల్సిన బాధ్యత ప్రతి బీజేపి కార్యకర్తపై ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నడుస్తున్న కుటుంబ పాలనను అంతమొందించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రజల సొమ్మును కొల్లగొట్టే విధంగా బిఆర్ఎస్ పార్టీ వ్యవహరిస్తుందని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో దుబ్బాక నియోజకవర్గంలో రఘునందన్‌రావును భారీ మెజార్టీతో గెలిపించేందుకు ఇప్పటి నుండే కార్యకర్తలు కష్టపడి పని చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రోశయ్య, అసెంబ్లీ కన్వీనర్ ఎస్.ఎన్. చారి, బీజేపి జిల్లా ఉపాధ్యక్షులు మొగుల్ల మల్లేశం, జిల్లా కార్యదర్శి బిక్షపతి, జిల్లా నాయకులు విభీషణ్‌రెడ్డి, లింగం, బీజేపి నాయకులు అమర్, యాదగిరి, స్వామి, శ్రీనివాస్‌రెడ్డి, రమేష్, నర్సింలు, నారాయణరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజుతోపాటు ఆయా గ్రామాల, ఉమ్మడి మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# దుబ్బాకలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయం

**కొండాపూర్ గ్రామ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక**



మిరుదొడ్డి, ఆగస్టు 21, మనం న్యూస్ః దుబ్బాకలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మద్దెల రాజేశం అన్నారు. సోమవారం మిరుదొడ్డి మండల పరిధిలోని కొండాపూర్ గ్రామంలో కాంగ్రెస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎర్రోల్ల రాజు, ఉపాధ్యక్షులుగా సత్యనారాయణ, ఎస్సీ విభాగ్ అధ్యక్షులుగా రాజు, ఎస్టీ విభాగ్ అధ్యక్షులుగా బండి మల్లేశం, సోషల్ మీడియా ఇంచార్జ్‌గా జిగిరి ప్రశాంత్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు రాజేశం మాట్లాడుతూ బిఆర్ఎస్, బీజేపి ప్రభుత్వాలు ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. రానున్న ఎన్నికల్లో దుబ్బాక నియోజకవర్గంతోపాటు రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు అర్షద్, కాంగ్రెస్ నాయకులు మహేందర్, మల్లారెడ్డి, ఎల్లం, మురళి, అంజి, నర్సింలు, రాజు, దుర్గయ్య, అంజయ్య, మల్లయ్య, రాములు గౌడ్‌తోపాటు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి బీజేపి నాయకుల చేయూత



మిరుదొడ్డి, ఆగస్టు 21, మనం న్యూస్ః బాధిత కుటుంబాలకు అండగా దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు నిలుస్తున్నారని సామాజికవేత్త మల్లన్నగారి బిక్షపతి అన్నారు. సోమవారం అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బోయిని జశ్వంత్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక ఎమ్మెల్యే రఘునంద న్‌రావు ఆదేశాల మేరకు వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేయడం జరిగిందన్నారు. ఆయన వెంట శక్తి కేంద్రం ఇంచార్జ్ అరుణ్‌కుమార్, బూత్ అధ్యక్షులు సిద్ధిరాములు, శ్రీకాంత్, గోపాల్‌రెడ్డి, భానుగౌడ్, సద్దాంతోపాటు తదితరులు ఉన్నారు.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి**



నంగునూరు, ఆగస్టు 21, మనం న్యూస్ః మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినపుడే దేశం పురోగతి సాధిస్తుందని మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల సమైక్య ఆధ్వర్యంలో నిర్వహించిన 14వ వార్షిక మహాసభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కుటుంబం అభివృద్ధి చెందాలంటే ఇంట్లో మహిళల కృషి ఎంతో ఉంటుందన్నారు. మండలంలో ప్రతి గ్రామంలో మహిళలకు మంత్రి హరీష్‌రావు కృషితో గ్రామ సంఘ భవనాలు ఏర్పాటు చేసుకున్నామన్నారు. గ్రామ సంఘ భవనాలు లేని అప్పలాయ చెరువు, నాగరాజుపల్లి గ్రామాల్లో ఈ ఆరు నెలల్లో మంజూరు చేయించి పూర్తి చేస్తామన్నారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ ఆసుపత్రులను వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలుప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లినట్లయితే ఆర్థికంగా నష్టపోతారని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందిస్తున్న మెరుగైన వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మంత్రి హరీష్‌రావు కృషితో గట్లమల్యాల గ్రామంలో కూడా పిహెచ్‌సి సెంటర్‌ను ఏర్పాటు చేసుకుంటున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, రైతు సంక్షేమం కోసం రైతుబంధు, రైతుబీమా, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, రైతు రుణమాఫీ వంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన మండల సమైక్య కమిటీని సన్మానించారు. అదేవిధంగా ఉత్తమ విఓలుగా ఎంపికైన వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపియం ఆంజనేయులు, సిసిలు లింగం, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, మల్లేశం, సాయిలు, అకౌంటెంట్ బాల్‌రాజు, కంప్యూటర్ ఆపరేటర్ ముజమ్మిల్, మండల సమైక్య ఆఫీసర్ బేరర్స భాగ్యలక్ష్మితోపాటు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బెండె మధు**



గజ్వేల్, ఆగస్టు 21, మనం న్యూస్ః గజ్వేల్ మండల పరిధిలోని సింగాటం గ్రామానికి చెందిన నాయిని నర్సయ్యకు మంజూరన రూ. 48 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బెండె మధు సోమవారం రోజున తాటికొండ మధుసూదన్‌తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటున్నారన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎంఆర్ఎఫ్ ద్వారా అనారోగ్యంతో ఉన్న వారికి అండగా నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు తోకల బుచ్చిరెడ్డి, కృష్ణారెడ్డి, ఆందోలు నర్సింలు, పరమేశ్వర్‌రెడ్డి, ప్రహల్లాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు డిసిసిబి చైర్మన్ దేవేందర్‌రెడ్డి పరామర్శ



కొండపాక, ఆగస్టు 21, మనం న్యూస్ః మండల పరిధిలోని పలు గ్రామాల్లో మృతి చెందిన వారి కుటుంబాలను డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి సోమవారం రోజున పరామర్శించి ఓదార్చారు. ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన మల్లవ్వ అనే మహిళ, కొండపాకలో జిగురు లక్ష్మి, అంకిరెడ్డిపల్లిలో బిఆర్ఎస్ కార్యకర్త శివశంకర్ తల్లి మృతి చెందగా వారి కుటుంబాలను ఆయన పరామర్శించి రూ. 10 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. బాధిత కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, అధైర్య పడవద్దని సూచించారు.

# ప్రజలు ఆదరించి..ఆశీర్వాదించాలి

- అభివృద్దే నా ఎజెండా
- ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించినందుకు సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు
- హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్



హుస్నాబాద్,ఆగస్టు 21,(మనం న్యూస్)ః రానున్న అసెంబ్లీ ఎన్నికల కోసం బీఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ 119 స్థానాలకు గాను 115 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. హుస్నాబాద్ నియోజకవర్గం నుండి మరో మారు నాకు ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించిన సీఎం కేసీఆర్‌కు హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ధైర్యవంతమైన నాయకత్వం పై, ప్రభావ శీలమైన బీఆర్ఎస్ ప్రభుత్వ పరిపాలన పై ప్రజలు అచంచలమైన విశ్వాసాన్ని ప్రదర్శిస్తారన్న నమ్మకముందన్నారు. పని చేసే ప్రభుత్వాన్ని గుర్తించి మరోసారి తెలంగాణ ప్రజలు ఆశీర్వదించాలని ఆయన కోరారు. హుస్నాబాద్ ప్రజలు నన్ను రెండుసార్లు ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించారని, గడిచిన పదేళ్లలో హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేసానని ఆయన అన్నారు. నాపై నమ్మకంతో, విశ్వాసంతో సీఎం కేసీఆర్ మరోసారి అభ్యర్థిత్వం కట్టబెట్టడం సంతోషంగా ఉందన్నారు. సీఎం కేసీఆర్ నా పై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయకుండా పని చేస్తానాని ఆయన తెలిపారు.

ప్రజలు రెండు సార్లు తనను ఆదరించారని, మూడోసారి కూడా ఆదరిస్తారనే నమ్మకం, విశ్వాసం ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా హుస్నాబాద్ ప్రజలను కాపాడుకుంటామని, నియోజకవర్గంలో అభివృద్ధి యజ్ఞం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేసారు. గడిచిన పదేళ్లలో అందరు ఊహించిన దానికంటే ఎక్కువ నిధులు తెచ్చి అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసాను అన్నారు. నియోజకవర్గంలో ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా పాలన ప్రజలకు అందించామని, అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రజలకు అందేలా చొరవ తీసుకున్నామని ఆయన తెలిపారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేసామన్నారు. తనకు మొదటి నుండి గులాబీ సైనికులు, గులాబీ కార్యకర్తలు, ఉద్యమకారులు ఎంతగానో సహకారం అందించారని, తన విజయానికి రెండు సార్లు కృషి చేసారని అదే స్ఫూర్తితో మరోసారి హ్యాట్రిక్ విజయం సాధిస్తానని ఆయన ధీమా వ్యక్తం చేసారు. గులాబీ కార్యకర్తల త్యాగాలు, శ్రమ, కృషి, మరువలేనిదని, వారిని ఎప్పటిలాగే కాపాడుకుంటూ ముందుకు వెళ్తానాని వారి రుణం తీర్చుకోలేనిదన్నారు. నియోజకవర్గ ప్రజలు గడిచిన పదేళ్లలో ఎంతగానో సహకరించారని, ఇక ముందు కూడా మూడోసారి తన విజయానికి మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో మూడోసారి బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టాలని అన్నారు. ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నాయని, కానీ వారు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారని, అంతిమ విజయం బీఆర్ఎస్‌దేనని ఆయన స్పష్టం చేసారు.

## వీరశైవ లింగాయత్ కళ్యాణమండపం ప్రారంభోత్సవం

**ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి జహీరాబాద్ ఎంపి బిబి పాటిల్**



గుమ్మడిదల, ఆగస్టు 21, మనం న్యూస్ః మండల పరిధిలోని బొంతపల్లి గ్రామంలో శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయం ఆవరణలో నూతనంగా నిర్మించిన వీరశైవ లింగాయత్ కళ్యాణ మండపాన్ని ఆదివారం రోజున పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, జహీరాబాద్ ఎంపి బిబి పాటిల్ ప్రారంభించారు. అనంతరం వీరశైవ లింగాయత్ సంఘం ఛైర్మన్ అధ్యక్షులు మడుపతి వీరమల్లేష్ ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, ఎంపి బిబి పాటిల్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీరశైవ లింగాయత్ సంఘం ఛైర్మన్ మడుపతి వీరమల్లేష్, ఉపాధ్యక్షులు ఘటటి బద్రప్ప, సభ్యులు సదుద్దేశంతో కళ్యాణ మండపం నిర్మించడం పేదవారికి తక్కువ ఖర్చుతో కళ్యాణ వేడుకలు నిర్వహించేందుకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి కుమార్ గౌడ్, నాయకులు విజయభాస్కర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, భద్రప్ప, వేణు, వెంకటేష్ గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మహమ్మద్ హుస్సేన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో అగ్రగామిగా..అక్కనపేట

- సీఎం కేసీఆర్ హయంలోనే ఇంటింటికి సంక్షేమ ఫలాలు
- మరోసారి బీఆర్ఎస్‌ను ఆదరించి అభివృద్ధిని ప్రోత్సహించండి
- రూ.21.76 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు
- హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్

హుస్నాబాద్,ఆగస్టు 21,(మనం న్యూస్)ః అన్ని రంగాల్లో అగ్రగామిగా..అక్కనపేట మండలాన్ని అభివృద్ధి చేస్తున్నామని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్ తెలిపారు. హుస్నాబాద్ మండలం పోతారం(ఎస్) పిడబ్ల్యూడి రోడ్ నుండి మోతుకులపల్లి వరకు రూ.2.5 కోట్లతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసారు. అక్కనపేట మండలం మల్లంపల్లి గ్రామం టెకులతండాలో హనుమాన్ ఆలయ నిర్మాణానికి భూమిపూజ, మంచినీళ్ల బండ, గొల్లపల్లి, పెద్దతండా, చౌటపల్లి, గొల్లకుంట,మసిరెడ్డి తండా, రేగొండ గ్రామాల్లో నూతనంగా రూ.20 లక్షలతో నిర్మించనున్న గ్రామపంచాయతీ భవనాల నిర్మాణాలకు ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ శంకుస్థాపన చేసారు. మల్లంపల్లి, రూ.2.86 కోట్లతో, రామవరం గ్రామంలో రూ.15.50 కోట్లతో నూతనంగా నిర్మించనున్న 33/11 కె.వి.సబ్‌స్టేషన్ నిర్మాణాలకు శంకుస్థాపన, నందారంలో రూ.42 లక్షల విలువ గల 24 గొర్రెల యూనిట్లు పంపిణీ, గొల్లపల్లి గ్రామంలో రూ.33.25 లక్షల విలువ గల 19 గొర్రెల యూనిట్లను ఆయన పంపిణీ చేసారు. ఆనంతరం పలు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ హయంలోనే ఇంటింటికి సంక్షేమ ఫలాలు వచ్చాయని ఆయన తెలిపారు. అక్కనపేట మండలం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. మండలంలోని ప్రతి గ్రామం సమగ్ర అభివృద్ధి దిశగా సాగుతుందన్నారు. తండాలను గ్రామపంచాయతీలుగా చేసుకున్నామని అన్ని గ్రామాలకు లింకు రోడ్లు, గ్రామాల్లో అంతర్గత రహదారులు, విద్యుత్



సబ్‌స్టేషన్‌లు, ఇంటింటికి మిషన్ భగీరథ నీళ్లు, ప్రతి గ్రామపంచాయతీకి గ్రామపంచాయతీ భవనాలు మంజూరీ చేసామన్నారు. ప్రతి గ్రామంలో మిషన్ కాకతీయ ద్వారా చెరువులు మరమ్మతులు, డంపింగ్ యార్డు, పల్లెప్రకృతి వనం, వైకుంఠదామాలు, నిర్మించుకున్నామని ఆయన తెలిపారు. కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, ఆరోగ్యలక్ష్మి, అమ్మ ఒడి, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, అభయహస్తం, వడ్డీలేని రుణాలు వంటి పథకాలతో మహిళల ఆరోగ్యం, రక్షణ, సంక్షేమం సాధికారతకు ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పాలన సాగిస్తున్నారని, మరోసారి బీఆర్ఎస్‌ను ఆదరించి అభివృద్ధిని ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. స్వరాష్ట్రానికి ముందు, తరువాత జరిగిన అభివృద్ధి, ప్రజల జీవితాల్లో మారిన స్థితిగతులను బేరీజు వేసుకొని ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అక్కనపేట ఎంపీపీ మాలోతు లక్ష్మి, అక్కనపేట జడ్పీటీసీ భూక్య మంగ, హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ రజిని, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతనిధులు, ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.





# ముచ్చటగా మూడోసారి బిఆర్ఎస్ టికెట్

### -సీఎం కేసీఆర్ నమ్మకం, పటాన్‌చెరు ప్రజల ఆశీస్సులతో హ్యాట్రిక్ సాధిస్తా

### -ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు, ఆగస్టు 21, మనం న్యూస్ః రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ పటాన్‌చెరు అభ్యర్థిగా గూడెం మహిపాల్‌రెడ్డిని సీఎం కేసీఆర్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ తనపై పూర్తి నమ్మకంతో మూడవసారి పటాన్‌చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించిన సీఎం కేసీఆర్‌కు జీవితాంతం





రుణపడి ఉంటానన్నారు. సీఎం కేసీఆర్ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజల ఆశీస్సులతో మూడవసారి హ్యాట్రిక్ విజయాన్ని సాధిస్తామని ధీమా వ్యక్తంచ ఏశారు. ఈ సందర్భంగా మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు, ఎంపి ప్రభాకర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

**-అంబరాన్నంటిన సంబరాలు**

ఋమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి మూడోసారి బిఆర్ఎస్ పార్టీ టికెట్ కేటాయిస్తూ సీఎం కేసీఆర్ ప్రకటించిన నేపథ్యంలో పటాన్‌చెరుతోపాటు నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, అభిమానులు టపాకాయలు కాలుస్తూ మిఠాయిలు పంచుతూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, జెడ్పి వైస్ ఛైర్మన్ ప్రభాకర్, ఏఎంసి ఛైర్మన్ విజయకుమార్, కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపిపి యాదగిరి యాదవ్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.



## నూతన బస్‌ను ప్రారంభించిన సర్పంచ్ భాను ప్రకాష్‌రావు

జగదేవ్‌పూర్, ఆగస్టు 21, మనం న్యూస్ః తీగుల్ నుండి గజ్వేల్‌కు వెళ్లే విద్యార్థుల సౌకర్యార్థం బస్సును ప్రారంభించాలని ఆదివారం డిపో మేనేజర్‌ను కోరగా సర్పంచ్ భాను ప్రకాష్‌రావు, గ్రామస్తుల కోరిక మేరకు సోమవారం గ్రామంలో బస్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామం నుండి పై చదువులకు వెళ్లే విద్యార్థుల కోసం ఉదయం 8 గంటలకు తీగుల్ నుండి గజ్వేల్‌కు, సాయంత్రం 5 గంటలకు, గజ్వేల్ నుండి తీగుల్‌కు వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు శ్రీరాంరెడ్డి, నర్సింహారెడ్డి, వెంకటరెడ్డి, దశరథ, సిద్ధులు, రాములు, రవిందర్‌రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

## నాగుల పంచమి సందర్భంగా మహిళల ప్రత్యేక పూజలు



దౌల్తాబాద్, ఆగస్టు 21, మనం న్యూస్ః నాగుల పంచమి సందర్భంగా మండల వ్యాప్తంగా మహిళలు పెద్ద ఎత్తున నాగమ్మ తల్లికి పాలుపోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామంలో శ్రావణమాసం పురస్కరించుకొని సోమవారం నాగపంచమి సందర్భంగా శ్రీ పోచమ్మ తల్లి దేవాలయం సమీపంలోని పుట్ట వద్ద నాగుల పంచమి సందర్భంగా మహిళలు పాలుపోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# దేశంలో మళ్లీ మోడీనే...

### - రాష్ట్రంలో బీజేపీకి ఒక్క అవకాశమివ్వండి

### - గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలి

### - మొహలీ అసెంబ్లీ ఎమ్మెల్యే శశాంక్ త్రివేది



హుస్నాబాద్,ఆగస్టు 21,(మనం న్యూస్)ః 2014 లో ఓ అవకాశం ఇచ్చారు..2019 లో మరోసారి నమ్మకం ఉంచారు...ప్రజల ఆశీర్వాదంతోని దేశంలో మళ్లీ మోడీనే వస్తారని..రాష్ట్రంలో బీజేపీకి ఒక్క అవకాశమివ్వాలని ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని మొహలీ అసెంబ్లీ ఎమ్మెల్యే శశాంక్ త్రివేది కోరారు. హుస్నాబాద్ పట్టణ కేంద్రంలోని పట్టణ, మండల కమిటీ సమావేశాన్ని పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు, మండల అధ్యక్షుడు చెక్కబండి విద్యాసాగర్‌రావుల అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా మొహలీ అసెంబ్లీ ఎమ్మెల్యే శశాంక్ త్రివేది హజరై బీజేపీ కార్యకర్తలకు ఆయన దిశానిర్ధేశం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి, రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రధాని మోడీ ఈ దేశాన్ని విశ్వగురు స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తుంటే కేసీఆర్ మాత్రం తెలంగాణ సంపదను దోచుకుంటుండని ఆయన ధ్వజమెత్తారు. బీజేపీ పార్టీ గెలుపు కోసం కార్యకర్తలందరూ సైనికుడిలా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి, కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు నాగిరెడ్డి విజయపాల్‌రెడ్డి, సెన్సార్ బోర్డు మెంబర్ లక్కిరెడ్డి తిరుమల, అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మారెడ్డి, జిల్లా కోశాధికారి, కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి గుత్తికొండ విద్యాసాగర్, జాయింట్ కన్వీనర్ జనగామ వేణుగోపాల్‌రావు, హుస్నాబాద్ పట్టణ, మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.



## ఎమ్మెల్యే టికెట్ ఇవ్వనందున నిరాశలో నీలం మధు

పటాన్‌చెరు, ఆగస్టు 21, మనం న్యూస్ః పటాన్‌చెరు నియోజకవర్గంలో నిరంతరం పార్టీ కోసం కృషి చేస్తున్న తనకు అవకాశం కల్పించకపోవడంతో అనుచరులు, కార్యకర్తలు, అభిమానులతో భవిష్యత్ కార్యాచరణ సమావేశం నిర్వహించారు బిఆర్ఎస్ నాయకులు నీలం మధు. రాష్ట్రంలో 60 లక్షల మంది ముదిరాజ్‌లు ఉండగా ఒక్క సీటు కూడా తమ వర్గానికి కేటాయించకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధిష్టానం పునరాలోచించేందుకు మరో రెండు రోజులు వేచి చూద్దామన్నారు. అనంతరం భవిష్యత్ కార్యాచరణ రూపొందిద్దామని తెలిపారు. నియోజకవర్గ ప్రజలు, అనుచరులు, ఎన్ఎంఆర్ యువసేన కార్యకర్తలు ఆవేశపడవద్దని తెలిపారు. అధిష్టానం నుండి పూర్తి స్థాయిలో స్పష్టత తీసుకున్నాకే ఏం చేయాలనేది ఆలోచిద్దామని తెలిపారు. స్వతంత్రంగా పోటీ చేద్దామా లేక మరే పార్టీతోనైనా కలిసి వెళ్దామా అనేది రూపొందించుకుందామని తెలిపారు.

## అంత్యక్రియలకు ఆర్థికసాయం అందించిన కేజీఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి



జిన్నారం, ఆగస్టు 21, మనం న్యూస్ః మండలంలోని బొల్లారం మున్సిపల్ ప్రాంతంలో గాంధీనగర్‌లో జీవిస్తున్న బాబు సతీమణి సునీత 12 రోజుల క్రితం బాబుకు జన్మనిచ్చి బాలింతగా అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. వారు నిరుపేద కుటుంబానికి చెందడంతో అంత్యక్రియలు నిర్వహించేందుకు కూడా డబ్బు లేకపోవడంతో విషయం తెలుసుకున్న బొల్లారం బీజేపి అధ్యక్షులు కేజీఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి అక్కడికి వెళ్లి వారి కుటుంబాన్ని చూసి చలించిపోయి వారికి ధైర్యం చెబుతూ అంత్యక్రియల కోసం రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. పేద వారికి ఏ ఇబ్బంది వచ్చినా సాయం చేసేందుకు తాను సిద్ధంగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువసేన సభ్యులు , గాంధీనగర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## మద్యం లాటరీని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ శరత్ కుమార్

సంగారెడ్డి, ఆగస్టు 21, మనం న్యూస్ః మద్యం దుకాణాల లాటరీని జిల్లా కలెక్టర్ శరత్ ఆధ్వర్యంలో జె.ఆర్.ఆర్. ఫంక్షన్ హాల్‌లో సోమవారం ఏర్పాటు చేసిన మద్యం లాటరీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఆగస్టు 4వ తేదీ నుండి 18వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించిన విషయం తెలిసిందే. అయితే జిల్లాలో మొత్తం 101 దుకాణాలకు గాను మొత్తంగా 6156 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో ఎస్టీకి 2, ఎస్సీకి 13, గౌడ్‌లకు 9 దుకాణాలు కేటాయించారు. మొత్తం సంగారెడ్డిలో 101 దుకాణాలకు లాటరీ విధానంలో విజయవంతంగా లక్కీ డ్రా ద్వారా ఎక్సైజ్ శాఖ అధికారుల ఆధ్వర్యంలో దుకాణాలను ఎంపిక చేశారు.



మద్యం దుకాణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఆధ్వర్యంలో లాటరీని తీశారు.

# వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌దే గెలుపు

## సంబరాలు జరుపుకున్న బిఆర్ఎస్ శ్రేణులు

మిరుదొడ్డి, ఆగస్టు 21, మనం న్యూస్‌: దుబ్బాక అసెంబ్లీ అభ్యర్థిగా కొత్త ప్రభాకర్‌రెడ్డి పేరును ప్రకటించడం పట్ల మిరుదొడ్డి మండల ప్రజాప్రతిని. దులు హర్షం వ్యక్తం చేస్తూ టపాకాయలు కాల్చి మిఠాయిలు తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు తోట అంజిరెడ్డి మాట్లాడుతూ నిరంతరం ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్న ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డికి దుబ్బాక టికెట్ ప్రకటించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజకు అర్ధమయ్యే విధంగా వివరించి వచ్చే ఎన్నికల్లో లక్ష మెజార్టీ పై చిలుకుతో బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిని గెలిపించుకుంటాన్నారు. కాంగ్రెస్, బీజేపి నాయకుల డిపాజిట్‌లు గల్లంతు కావడం ఖాయమన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు కేవలం వారి ఉనికిని చాటుకోవడం కోసమే ప్రజల్లో తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. కార్యకర్తల ఉత్సాహంతో పాటు ప్రజల ఆదరణ చూస్తుంటే కేపీఆర్ ఇప్పటికే విజయం సాధించడం ఖాయమని అర్థమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గజ్జెల సాయిలు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు తుమ్మల బాల్‌రాజు, వైస్ ఎంపిపి పోలీస్ రాజులు, తెరాస జిల్లా నాయకులు లింగం, సత్యనారాయణ, నాయకులు బాగులు, మధు, శంకర్, దుర్గారెడ్డి, మల్లయ్య, స్వామి, ధర్మారం బాబు, నర్సింలుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

**–ప్రతిపక్షాల డిపాజిట్‌లు గల్లంతే**

మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిని దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడంతో ప్రతిపక్ష నాయకులు గుండెలు గుబేలుమన్నాయనిమిరుదొడ్డి



మండల యూత్ అధ్యక్షులు చార్వాక కుమార్ అన్నారు. సోమవారం మిరుదొడ్డి మండల యూత్ ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తా వద్ద టపాకాయలు కాల్చి మిఠాయిలు తినిపించి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో లక్ష మెజార్టీ పై చిలుకు ఎమ్మెల్యేగా కొత్త ప్రభాకర్‌రెడ్డిని గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీల నాయకులు విమర్శలు మానుకొని ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు హైమద్, నితిన్, చంద్రంతోపాటు ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

**–తొగుటలో...**రాబోయే ఎన్నికల్లో దుబ్బాక బిఆర్ఎస్ ఎమ్మెల్యేగా కొత్త ప్రభాకర్‌రెడ్డిని ప్రకటించడం పట్ల మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. సోమవారం తొగుటలో టపాసులు కాల్చి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండుమార్లు మెదక్ ఎంపిగా ప్రజల కోసమే పని చేస్తూ సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావుల సహకారంతో దుబ్బాక నియోజకవర్గ ప్రజలకు అండగా నిలుస్తూ అభివృద్ధి సంక్షేమంలో ముందుకు తీసుకువెళ్తున్నారన్నారు. ఈ కార్క్రమంలో మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు కంకణాల నర్సింలు, రైతుబంధు మండల అధ్యక్షులు బోధనం కనకయ్య, కో ఆప్షన్ సభ్యులు కలీమొద్దీన్, ఎంపిటిసిలు వేల్పుల స్వామి, మాజీ ఏఎంసి చైర్మన్ బక్క కనకయ్యతోపాటు తదితరులు పాల్గొన్నారు.

**–బెజ్జంకిలో...**సీఎం కేసీఆర్ బిఆర్ఎస్ అభ్యర్థుల మొదటి జాబితాలో ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్‌కు టికెట్ కేటాయించడం పట్ల బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాకాల మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. అనంతరం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో ఎమ్మెల్యేగా మూడవసారి గెలిచి మంత్రి పదవి పొందాలని వారు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**–జగదేవ్‌పూర్‌లో...**సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని 119 అభ్యర్థులకుగాను 115 మంది అభ్యర్థులను ప్రకటించడం స్వాగతిస్తూ జగదేవ్‌పూర్ అంబేద్కర్



చౌరస్తాలో సోమవారం మండల పార్టీ అధ్యక్షులు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ శ్రేణులు సంబరాలు చేశారు. గజ్వేల్‌లో జరుగుతున్న అభివృద్ధికి ప్రతిపక్ష పార్టీలు కూడా కలిసి రావాలన్నారు. లేనట్లయితే ప్రతిపక్షాలకు గజ్వేల్‌లో డిపాజిట్ గల్లంతు అవుతుందన్నారు. మూడోసారి సీఎం కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గం నుండి పోటీ చేస్తానని ప్రకటించడంతో గజ్వేల్‌లోని అన్ని మండలాల్లో బిఆర్ఎస్ శ్రేణులు సంబరాల్లో మునిగిపోయారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బాలేశం గౌడ్, కో ఆప్షన్ సభ్యులు ఎక్బాల్, ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు బింగి మల్లేశంతోపాటు తదితరులు పాల్గొన్నారు.

**–గజ్వేల్‌లో...**సీఎం కేసీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా 119 మంది అభ్యర్థులకు గాను 115 మంది బిఆర్ఎస్ అభ్యర్థులను తొలి జాబితాలో ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గజ్వేల్‌లో ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, బిఆర్ఎస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి సీఎం కేసీఆర్ ముచ్చటగా మూడవసారి పోటీ చేయడంతో అంతా కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకుందామని ప్రజలను కోరారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద బాణాసంచాలు కాల్చిన అనంతరం ఒకరికొకరు మిఠాయిలు పంచుకున్నారు. అదేవిధంగా సీఎం కేసీఆర్ మూడవసారి గజ్వేల్ నుండి పోటీ చేస్తాననడం ఎంతో శుభ పరిణామమని, ఇది గజ్వేల్ అభివృద్ధికి మరింత దోహదం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, జెడ్పిటిసి పంగ మల్లేశం, ఎంపిపి అమరావతి, పట్టణ అధ్యక్షులు నవాజ్‌మీరా, కౌన్సిలర్‌లు కో ఆప్షన్ మెంబర్లు, తెరాస పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**–జిన్నారంలో...** గూడెం మహిపాల్‌రెడ్డికి బిఆర్ఎస్ పార్టీ తరుపున పటాన్‌చెరు నియోజకవర్గ పార్టీ టికెట్ ఇచ్చిన సందర్భంగా గూడెం మహిపాల్‌రెడ్డిని కలిసి ఊట్ల గ్రామ సర్పంచ్ కొరివి ఆంజనేయులు, మంగంపేట గ్రామ సర్పంచ్ నరేందర్, తెరాస పార్టీ ఊట్ల గ్రామ అధ్యక్షులు కొప్పెర మహేష్, గూడెం మహిపాల్‌రెడ్డిని కలిసి మూడోసారి కూడా ప్రజలు మిమ్మల్ని ఆశీర్వదిస్తారన్నారు. గ్రామాల అభివృద్ధికి మీరు చేసిన సేవలు ప్రజలు ఎన్నటికీ మర్చిపోలేమన్నారు. మిమ్మల్ని ప్రజలు మూడోసారి ఆశీర్వదించి పెద్ద పదవుల్లో చూడాలని నియోజకవర్గం మరింత అభివృద్ధి కావాలని ప్రజలు కోరుతున్నారన్నారు.



**–సంగారెడ్డిలో..** సంగారెడ్డి బిఆర్ఎస్ శాసనసభ అభ్యర్థిగా టిఎస్‌హెచ్‌డిసి చైర్మన్ చింతా ప్రభాకర్ పేరును సీఎం కేసీఆర్ ప్రకటించడం పట్ల సోమం బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పట్టణంలోని చింతా ప్రభాకర్ క్యాంపు కార్యాలయం వద్ద టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించారు. అనంతరం మిఠాయిలు పంచుతూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో చింతా ప్రభాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, సిడిసి మాజీ చైర్మన్ విజేందర్‌రెడ్డి, జలంధర్, పటట్ణ మండల బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

